19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 24 మే 2025 పేజీలు : 8

## రైతులు ఎవరు అధైర్య పడవద్దు

◆తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** రైతులు ఎవరు అధైర్య పడవద్దని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జగిత్యాల నియోజకవర్గంలోని తిప్పన్నపేట, గోపాల్రావపేట,మూటపెల్లి,భూపతి పూర్ గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం

2లో










## జిల్లాలో మందుల మాఫియా





- అమందులు అంతటా దొరకవు...!
- అందిన కాడికి దోచుకుంటున్నా పట్టించుకోని అధికారులు
- నామమాత్రపు తనిఖీలు... జరిమానాలతోనే సరి

జిల్లాలో సూపర్ స్పెషాలిటీ,మల్టీ స్పెషాలిటీ,అత్యాధునిక వైద్యసేవలు అందించే ఆస్పత్రులు అంటూ ఇటీవల ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.కొందరు వైద్యులు సాధారణ రోగాలకు సైతం సొంత బ్రాండు మందులని రోగులకు చీటీలు రాస్తున్నారు.వీరు రాసే మందులు ,మాత్రలు అంతటా దొరకవు.మరి కొందరు వైద్యులు వారు రాసిన మందులు,టాబ్లెట్స్ పేర్లు వారి ఆస్పత్రుల్లోనే ఉండే మెడికల్ షాపుల్లో పని చేసే వారికి మాత్రమే అర్థమయ్యేలా రాస్తున్నారు. దీంతో పేదితులు తమ రోగం పూర్తి నయమయ్యే వరకు వారు చెప్పిన ధరకు వారి మందుల దుకాణాల్లోనే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉంది. -చురకలు ప్రతినిధి, జగిత్యాల

-2లో

## రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్గ్ వ్యవసాయ మార్కెట్ యార్డు,కోనాపూర్ తిప్పన్నపేట గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ రైతులు ఎవరు అధైర్య పడవద్దని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. వడ్ల కొనుగోళ్లలో హామాలీల కొరత వల్ల ఆలస్యం సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిందని, నైరుతి రుతుపవనాలు ముందుగా రావడంతో ఆకాల వర్షాలు కురుస్తున్నాయన్నారు. మరికొన్ని రోజులు ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వపరంగా రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి,మల్లారెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ దామోదర్రావు, నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, పెండెం రాములు, బాలముకుందాం, కోల శ్రీనివాస్, శేఖర్ గౌడ్, గంగారెడ్డి, రాజి రెడ్డి, బోనగిరి నారాయణ, సీఈవో వేణు, మల్లేష్, మహేష్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

### వచ్చే దసరా, దీపావళి పండుగలు

## నూతన గృహంలో చేసుకోవాలి

◆కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

◆ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే కలెక్టర్‌కి ఫోన్ చేయాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 23 :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాంక్షించారు. బుధవారం కలెక్టర్ గంభీరావుపేట మండలం లో రెండో విడత క్రింద 507 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు దత్తసాయి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ, గంభీరావుపేట మండలంలో రెండో విడత కింద 507 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు

2లో

## బిఎస్ఎఫ్ జవాన్ అరాఫత్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మే 23 :** ఆపరేషన్ సిందూర్‌లో విజయవంతంగా పాల్గొని దేశ గౌరవాన్ని పెంచిన బీఎస్ఎఫ్ జవాన్ మమ్మద్ అరాఫత్‌కు ఆయన స్వగ్రామమైన పొలాసలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మదీనా యూత్, జామ్ మజీద్ కమిటీ, పోలాస మాజీ ఉపసర్పంచ్ షాహిద్ బాకి ఆధ్వర్యంలో మహమ్మద్ అరాఫత్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేశారు. మమ్మద్ అరాఫత్ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మహమ్మద్ అబ్దుల్ వహీద్ మనవడిగా దేశ సేవలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సదర్ మక్బూల్ అహ్మద్, డాక్టర్ షరీఫ్ బాయ్ న్యాయాబ్ సదర్ ముజామిల్ అహ్మద్, మదీనా యూత్ అధ్యక్షుడు సాలార్ ముష్కు, సభ్యులు సోహైల్, అజహార్, మస్జిద్ హాఫిజ్ ఉమర్ మౌలానా, సిబాన్, సాదిక్,మొహమ్మద్ రెహాన్ సయ్యద్ ఆరిఫ్ సయ్యద్ నిసార్ జాయినుద్దీన్, డాక్టర్ ముజీబ్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు అధైర్య పడవద్దు



**మొదటి పేజీ తరువాయి...**అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షణీయమని,ఇప్పటికే రాష్ట్రంలో 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన విధంగా వడ్లు పట్టడం, 5కిలోల వరకు కోతలు విధించడం వంటి జరగడంలేదన్నారు. ఆకాల వర్షాలతో వాహనాల ఇబ్బం దులు, తూకం సమస్య ఏర్పడటంతో అధికారులతో మాట్లాడి వాహనాల సమస్యను పరిష్కరించి,ధాన్యాన్ని వెంటనే తూకం వేసేలా చర్యలు తీసుకోవాకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 23 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో జరిగిన పెళ్లి వేడుకల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలోని రేకుంట్ల సమ్మయ్య రజితల కుమార్తె కళ్యాణి&శ్రవణ్ వివాహంలో నవ దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్ మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్ లల్లు జంగపల్లి ఎల్లయ్య మంథని రఘు జంగపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

**పైరవీలు అవసరం లేదు**

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయవలసిందిగా స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ సెక్రెటరీ నుండి తాసిల్దారి గారికి సమాచారం అందిస్తే వారే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తారని, ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే వారికి కూడా విడుదల ఎంపిక చేస్తామని తెలిపారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్దిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో రాజేందర్, తాసిల్దార్ మారుతి రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మందుల మాఫియా..

**మొదటి పేజీ తరువాయి...** ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తు ప్రైవేట్ గా ఆస్పత్రులు నడిపిస్తున్న వారి ప్రైవేట్ ఆస్పత్రుల్లో సైతం ఇదే పరిస్థితి ఉంటోంది. మందుల,మాత్రల ధరలు బయట ఎమ్మార్పీ రేటుపై 20 శాతం కు పైగా తక్కువ ధరకు విక్రయాలు జరుపుతే,ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉండే మెడికల్ షాపుల్లో ఎమ్మార్పీ రేటు అంటే ఆ మందులపై ఉండే రేటు ప్రకారం అమ్ముతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రులకు వైద్య చికిత్స లకు వెళుతున్న రోగుల సంబంధించిన వారు వాపోతున్నారు. అంతే కాకుండా అదే ఆస్పత్రుల్లో ఉండే రక్త పరీక్షల ల్యాబ్ లోనే రక్త పరీక్షలు చేయించుకోవాలనే నిబంధనలు పెడుతున్నారు.వేరేగా బయట రక్త పరీక్షల ల్యాబ్ ల్లో చేయించి తీసుకు వస్తే సరిగా చేయలేదంటూ,తిరిగి వారి ఆస్పత్రిలో ఉండే ల్యాబ్ లోనే చెయించాల్సిన పరిస్థితి ఉంది. బయట రూ.500లకే అన్ని పరీక్షలు ఉంటే వీరి ల్యాబ్ ల్లో మాత్రం రూ.2 వేల వరకు ఉంటుందని గ్రామాల్లో నుంచి వస్తున్న రోగుల సంబంధించిన వారు వాపోతున్న పరిస్థితి జిల్లా అంతటా ఉంటుంది.ప్రభుత్వ ఆస్పత్రుల్లో పని చేస్తున్న కొందరు వైద్యులు సైతం పలానా ప్రైవేట్ ఆస్పత్రిలోని మెడికల్ షాపుకే వెళ్లి మందులు,మాత్రలు తెచ్చు కోమని చెబుతున్నారని ,వేరే షాపుల్లో దొరకవని చెప్పడం చేసేదిమిలేక ఆ రోగులు అక్కడే చెప్పిన ధరలకు కొనుగోలు చేయడం జరుగుతోంది. కాసులిస్తే తనిఖీలు ఉండవు..... వైద్యుల చేతి రాత,మందుల సరఫరా,బిల్లులు తనిఖీలు చేయాల్సిన అధికారులు వందల్లో షాపులు తనిఖీ చేసినా జరిమానాలు విధించేది ఒకటో, రెండో కేసులు మాత్రమే. ప్రస్తుతం జిల్లాలో సొంత డిస్పెన్సరీల్లో మాత్రలు,మందులు అమ్మే ఆసుపత్రులు 200 వరకు ఉన్నాయి.వీటితో పాటు 260 వరకు మెడికల్ షాపులున్నాయి.వాటి నుంచి ప్రతి నెలా అమ్మకాలు జరిగే స్థాయిని బట్టి పట్టణాల, మండలాల వారిగా సంబంధించిన అధికారులకు మామూళ్లు వెళ్తున్నట్లు సమాచారం. దీనికోసం మధ్యవర్తిత్వం సంఘ నాయకులు వహిస్తారని విశ్వసనీయంగా తెలిసింది. అధికారుల చేతికి మట్టి అంటకుండా సదరు నాయకులు నెల వారి వసూళ్లు చేసి ఇస్తున్నట్లు పేర్లు చెప్పడానికి ఇష్టపడని కొందరు మెడికల్ షాపుల్లో పని చేసే వారు మా ప్రతినిధికి చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉండే మెడికల్ షాపుల్లో ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు చేయడం లేదని,బయట ఉండే మెడికల్ షాపుల్లో మాత్రమే తనిఖీలు చేస్తున్నారని తెలుస్తోంది.కాగా సొంత బ్రాండ్లు వంటివి తనిఖీ చేయాల్సిన మెడికల్ కౌన్సిల్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోకుండా వుంటున్నారని ఆరోపణలున్నాయి.ఇకనైనా జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్న రోగులకు ఉపశమనం కలిగించేలా జిల్లా వ్యాప్తంగా ఔషధ నియంత్రణ అధికారులు,మెడికల్ కౌన్సిల్ ఇన్స్పెక్టర్లు ప్రయివేటు ఆస్పత్రుల్లో ఉండే మెడికల్ షాపులను,రక్త పరీక్షల ల్యాబ్ లను,సంబంధించిన ఆస్పత్రులని,ప్రభుత్వ వైద్యులు నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను ,ఆ ఆస్పత్రుల్లో ఉండే మెడికల్ షాపులను,రక్త పరీక్షల ల్యాబ్ లను తరుచుగా తనిఖీలు చేసేలా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరుతున్నారు.

# అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ ప్రభుత్వాసుపత్రులు

**-ప్రైవేట్ కు దీటుగా అత్యుత్తమ వైద్య సేవలు అందించండి..**

**-వైద్యాధికారులు పనితీరును మరింత మెరుగుపరుచుకోండి..**

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోండి**

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 23 :** వైద్యశాఖ పనితీరు.. మాతా శిశు సంరక్షణ చర్యలపై మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష..జిల్లా కలెక్టర్ కీలక సూచనలు..ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని వినియోగించుకునేలా వైద్యాధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమైన వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. తద్వారా మంచి పేరు తీసుకురావాలని, ప్రభుత్వాసుపత్రులపై గౌరవం పెంచాలని పేర్కొన్నారు.శు క్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, వివిధ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లతో వైద్యశాఖ పనితీరు.. మాతా శిశు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా పనితీరును అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్య సేవలు.. డెలివరీల ప్రోత్సాహం.. అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.. ప్రజలకు ఏ రకంగా వైద్య సేవలు అందిస్తే ఆదరణ లభిస్తుందో. అన్న అంశాలపై జిల్లా కలెక్టర్ కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యానికి నిలయాలు ప్రభుత్వ ఆస్పత్రులు అనీ, వాటిని ఇంటిని చూసుకున్నట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ పేర్కొన్నారు. ఆస్పత్రులు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకునేలా మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యాధికారులు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, తద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న మందులను క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. రోగులు ఇబ్బందులు పడకుండా మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోగులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం గ్రామసభ కు సంబంధించి రిపోర్టులు గ్రామపంచాయతీలు వారిగా సేకరించాలని ఆదేశించారు. తద్వారా ఆయా గ్రామాల్లో వ్యాధులను తొలి దశలోనే గుర్తించే అవకాశం ఉంటుందని, ఆ మేరకు వ్యాధిగ్రస్తులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు మంచి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. మహిళలు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బడిబాట కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయ్యాలి

**-రాష్ట్ర పరిశీలకులు కడకుంట్ల అభయ్ రాజ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (23) :** బడిబాట కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేయ్యలని రాష్ట్ర పరిశీలకులు కడకుంట్ల అభయ్ రాజ్ అన్నారు.ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణలో నేర్చుకున్న విషయాలను తరగతిగదిలో అమలు పరిచి విద్యార్థుల లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకులు కడకుంట్ల అభయ్ రాజ్ జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల స్థాయిలో ఎస్జీటీలు,ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు మౌడల్ స్కూల్ లో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి బండారి మధుతో కలిసి పరిశీలించారు.పరిశీలకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి మదు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు.బడి ఈడు పిల్లను ప్రభుత్వ బడులకు వచ్చేలా తల్లి దండ్రులువిద్యాధికారి వెంకటేశ్వర్లు వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్లు రాపర్తి రాజేష్, తిరునగిరి ప్రకాష్,చింతల తిరుపతి సిఆర్పి పురుషోత్తం,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అవగాహన కల్పించాలన్నారు.వచ్చే నెల ఆరు నుండి చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపరిచి విద్యార్థుల నమోదును పెంచేలా ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన నైపుణ్యాల మెరుగు కోసమే ఉపాధ్యాయులకు శిక్షణ

**-రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 23 :** విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు గాను ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం కోసమే వృత్యంతర శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు.మండల స్థాయిలో ఎస్జీటీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు వెల్గటూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను తరగతి గదిలో పటిష్టంగా అమలుపరిచి విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ మారుతు న్న పరిస్థితులకు అనుగుణంగా బోధనలో మార్పులు కూడా అవసరమని పేర్కొన్నారు. సమాజ భాగస్వామ్యంతో విద్యార్థుల నమోదును పెంచి ప్రభుత్వ బడుల బలోపేతానికి ఉపాధ్యాయులు క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్, రమణ, డిఆర్పి నీలం సంపత్ కుమార్, వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్లు గోనే సత్తయ్య, సాగర్, మహేష్, రమేష్, శ్రీనివాస్, రమాదేవి,శ్రీనివాస్, కల్పన, సిఆర్పి వైద్య వెంకటేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణలో నేర్చుకున్న విషయాలను తరగతి గదిలో అమలు పరిచి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకులు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎస్జీటీలు, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులకు బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాధికారి రాముతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని సూచించారు. బడి ఈడు పిల్లను ప్రభుత్వ బడులకు వచ్చేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల ఆరు నుండి చేపట్టే బడిబాట కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుపరిచి విద్యార్థుల నమోదును పెంచాలా ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు వివిధ సబ్జెక్టుల రిసోర్స్ పర్సన్లు రాపర్తి రాజేష్, తిరునగిరి ప్రకాష్, చింతల తిరుపతి సిఆర్పి పురుషోత్తం, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్‌రావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 23 :** మెట్ పల్లి మండలం వెంపేట లో శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సల్ల సునీల్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు వారితోపాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాష, జిల్లా కిషన్ సేల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్,ఇబ్రహీం పట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరు సాగర్,వెంకటగిరి, కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్, పిట్టల వెంకటేష్,ముద్దం ప్రశాంత్, చీమల రాజు,ఎం డి మజ్జు, నల్లపోతురాజు శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన భాస్కార్ రెడ్డి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎస్ ఐ అనీల్‌ను ఇబ్రహింపట్నం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి శుక్రవారం శాలువాలతొ సన్మానించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రం లోప్రజలకు పోలిసులు అందిస్తున్న సేవలపట్ల ఇబ్రహింపట్నం మండల ఎస్ హెచ్ఒ 6 వస్థానంలో రావడం పట్ల అభినందించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సేల్ మండల అధ్యక్షుడు దుదిగాం గంగధర్, ఎలాల శేఖర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ సవ్యంగా సాగాలంటే మొక్కలే జీవనాధారం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 23 :** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్2,0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని చెరువు వద్ద నిర్వహించడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణ ప్రజలకు తెలియజేయునది, మానవ మనుగడ సవ్యంగా సాగాలంటే మొక్కలే జీవనాధారంగా అని శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమృత్సర్ 2,0 కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ ఫర్ ట్రీస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది చెరువు కట్టలపై, చెరువు కింద విరివిగా మొక్కలు నాటాలని వాటి సంరక్షణ బాధ్యత , మహిళా సంఘాల సభ్యులు తీసుకోవాలన్నారు రానున్న వర్షాకాలంలో మొక్కలను నాటి పచ్చదనంతో విరజిల్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరం తీసుకుందామన్నారు ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు, ఆర్వో బిర్జా అజ్మతుల్లా బేక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఆర్ఐ అక్షయ్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి,టీఎంసీ సోమిడి శివ,ముజీబ్ ,ఎస్ హెచ్‌జి మెంబర్లు మరియు ఆర్ పీ లు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో గజస్తంభం ప్రతిష్టాపన




**చురకలు విలేకరి, కోరుట్ల, మే 23 :** కోరుట్ల మండలం చిన్న మెట్ పెల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో గజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్సే సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జై రెడ్డి,ఎకంబర్, నరసింహ రెడ్డి,ఆనందం,చిన్నా మెట్ పల్లి మాజీ ఉప సర్పంచ్ రహీం,మహేష్ రెడ్డి, మాధవ రెడ్డి,తిరుపతి రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్,పిట్టల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థకు శ్రీకారం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** వినియోగదారుల హెచ్ టి. 11 కెవి , 33 కెవి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టామని జగిత్యాల సర్కిల్ సూపెరిం ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ హెచ్ టి. 11 కెవి , 33 కెవి, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 11 కెవి వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి. ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని,అలాగే 33 కెవి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి. ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు.ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు టీజీ ఎన్పీడీసీల్ పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో హెచ్ టి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ (యూఐడి) ఉత్పన్నమవుతుందని,అలా వచ్చిన కొత్త దరఖాస్తులు టీజీ ఎన్పీడీసీల్ యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది.ప్రతిరోజూ ఏడిఈ /కమర్షియల్‌లు అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారన్నారు. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11కెవి,33 కెవి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏడిఈ/ కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు.33 కెవి మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు.ఇక 33కేవీ ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత సీఈ / కమర్షియల్ & రాక్/టీజీ ట్రాన్స్‌కో కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుందన్నారు.11కెవి వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుందని, వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు రిమార్క్‌లు వినియోగదారునికి ఎస్ఎంఎస్ రూపేణా పంపబడుతుంది.అలాగే 33 కెవి,ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరితగతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.

# దివ్యాంగులు ఉద్యోగం పొందేలా..




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** చదువుకున్న దివ్యాంగులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. చదువుకున్న దివ్యాఅంగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లలేక అందివచ్చిన అవకాశాలు కోల్పోతున్నారు. గుర్తించిన ప్రభుత్వం యూత్ ఫర్ జాబ్స్ అనే సంస్థ తో కలిసి ప్రత్యేక జాబ్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా కొన్ని నెలల కిందే దీనిని ప్రారంభించినా ,తెలియక, అవగాహన లేక చాలా మంది ఉపయోగించుకోలేక పోతున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు వారి చదువు,అర్హత ను బట్టి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందే వీలుంది. ఇలా నమోదు చేసుకోవచ్చు. దివ్యాంగులు వారి సెల్ ఫోన్ లేదా కంప్యూటర్‌లోని గూగుల్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పిడబ్ల్యూఇ.జాబ్ పోర్టల్. తెలంగాణ.జిఒవిటి. ఇన్‌అని టైప్ చేసి వెబ్ సైట్ ప్రారంభించాలి. పదో తరగతి ధ్రువ పత్రం ఆధారంగా పేరు,సెల్ ఫోన్ నెంబర్,ఈమెయిల్ ఐడి,దివ్యాంగ సదరం ధ్రువపత్రము,ఏ విభాగం,శాతం తదితర వివరాలు నమోదు చేసి రిజిస్టర్ చేసు కోవాలి. అర్హతలను బట్టి ఆ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 300 కంపెనీలు విద్యార్థతలు ,సామర్థ్యంలు పరిగణనలోకి తీసుకొని సరిపడే ఉద్యోగం అందించనున్నారు. దీనితో దివ్యాఅంగులు ఇంటి వద్దే ఉండి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొంద వచ్చని దివ్యాఅంగుల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.

# మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు ప్రాతినిత్యం కల్పించాలి

**-సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యేలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** రాబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఎస్సీ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగ సమాజం,గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి దాకా ఏకపక్షంగా మద్దతు ఇచ్చి, పార్టీ విజయానికి తోడ్పడిందని, తెలంగాణలోని ఎస్సీ సామాజిక వర్గంలో మూడొంతులు మాదిగలు ఉన్నప్పటికీ, కీలక పదవులలో తమ ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందనీ,కేబినెట్లో కేవలం ఒక మాదిగ ఉపవర్గానికి మాత్రమే ఒక మంత్రి పదవి ఇవ్వబడిందని,ప్రధాన మాదిగ సామాజిక వర్గానికి,రాష్ట్ర జనాభాలో సుమారు 9శాతం ఉండి కూడా, మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం లేదని,చేవెళ్ల డిక్లరేషన్ మరియు తెలంగాణ శాసన సభలో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లు,మాదిగ సమాజానికి సంబంధించిన జనాభా లెక్కలు,ఆర్థిక విషయాలను పరిగణలోకి తీసుకోవాలని,బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మాదిగలకు మంత్రి వర్గ ప్రాతినిధ్యం లేదనీ,కావున మంత్రి వర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ఒక అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని తెలిపారు.

# డా. గంగాసాగర్‌కు సన్మానం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 23 :** ఇటీవలే ఐఎంఏ రాజ్యాంగ సవరణ కమిటి సభ్యులుగా ఎన్నికైన మెట్ పల్లి పట్టణానికి చెందిన డా. గంగాసాగర్ను శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, నాయకులు ఎల్మి రవికుమార్,దొంతుల లక్ష్మినారాయణ, కొత్త నవీణ్, చాడ సురేష్, కోట కిరణ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్, లవకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన ధాన్యం కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మే 23 :** మండలంలోని జగ్గాసాగర్ అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోఈరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి అని రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడుగు తిరుపతిరెడ్డి మెట్టుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజుమ్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుజెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ భూస రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 23 :** మెట్ పల్లి మండలం చింతలపేట గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహిచారు.ఈ మేరకు జాతరలో ఉదయం నుంచి భక్తులు ఆలయంలో పూజలు నిర్వహించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామ ప్రజలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దాపూర్ గ్రామంలో శ్రీ మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, గోపిడి పెద్ద అంజిరెడ్డి,మారు శ్రీనివాస్ రెడ్డి,,ఎర్ర మారుతి, అనంతరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విడిసి సభ్యులు, కొంతం రాజం తదితరులు ఉన్నారు.

## కబ్జాకు గురైన చెరువుపై అధికారుల సర్వే



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 23 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ పరిధిలో గల బొమ్మనకుంట చెరువు కబ్జాకు గురవ్వగా శుక్రవారం ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారు.ఈ మేరకు బొమ్మనకుంట చెరువు మొత్తం విస్తీర్ణం తొమ్మిది ఎకరాల్లో ఉండగా ప్రస్తుతం మూడు ఎకరాలే ఉందని మిగతా భూమి కబ్జాకు గురైనట్లు కబ్జాకు గురైన భూమిని తిరిగి తీసుకోవాలంటూ ఇరిగేషన్ అధికారులు సర్వే అనంతరం తెలిపినట్లు గంగపుత్ర సభ్యులు, గ్రామస్తులు మాట్లాడారు. ఇరిగేషన్ డిఇ అరుణ్ కుమార్,ఇరిగేషన్ ఏఈ అనురాగ్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ ,విడిసి అధ్యక్షుడు బండ శ్రీను, గుండాల అంజయ్య, గంగపుత్ర సంఘం సభ్యులు మధు, భూమేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్‌లో జోరుగా హుషారుగా సమ్మర్ క్యాంపులు

**-శిక్షణలను పరిశీలించిన హెచ్ఎం బొలగం శ్రీనివాస్**



**చురకలు విలేఖరి,కరీంనగర్ మే23** : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 1 నుండి ప్రారంభమైన సమ్మర్ క్యాంపుల లో ఉల్లాసంగా ఉత్సాహంగా జోరుగా హుషారుగా గ్రామస్తులు పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారు. విలాసాగర్ హైస్కూల్ ఆవరణలో వాలీబాల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్పోకెన్ ఇంగ్లీష్ రైటింగ్ శిక్షణ శిబిరాలను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్),జిల్లా యువజన క్రీడల శాఖ,కంప్యూటర్ శిక్షణ అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ శిబిరాలలో విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని నిత్యం తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆయా రంగాలలో పరిజ్ఞానాన్ని, పనితీరును మెరుగు పరుచుకుంటున్నారు.వాలీబాల్ శిక్షణ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పంతం ప్రభాకర్, కంప్యూటర్ కో ఆర్డినేటర్ శైలజా, ఇంగ్లీష్, రైటింగ్ సౌమ్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మణిల ఆధ్వర్యంలో ఆయా రంగాలలో మెలకువలు నేర్పుకుంటున్నారు.తమను ప్రోత్సహించే వారు ఉంటే ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని జాతీయస్థాయిలో రాణించేందుకు తాము వెనుకాడేది లేదని,కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్, రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లలో తాము మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నామని శిక్షణ పొందుతున్న వారు పేర్కొంటున్నారు.ఈ శిక్షణ ఉదయం,సాయంత్రం వేళల్లో కొనసాగుతున్నాయి.ఈ నాలుగు శిక్షణ శిబిరాలలో దాదాపు 160 మందికి పైగా శిక్షణ తీసుకుంటున్నారు.ఈ శిబిరాలను నిత్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి కావలసిన సదుపాయాలను, అల్పాహారం అందజేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల లో మంచి పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని,విద్యతో పాటు క్రీడా,అన్ని రంగాలలో సైతం తాము విద్యార్థులు రాణించేందుకు కృషి చేస్తామని ,ప్రభుత్వ బడుల్లో బడి ఈడు పిల్లలను గ్రామస్తులు చేర్పించి పాఠశాల అభివృద్ధి కోసం దోహదపడాలని, ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సౌకర్యాలు పాఠశాలలో విద్యార్థులు పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

# పర్యావరణ ప్రేమికుడికి 10 అవార్డులు

**-నిరంతరం మొక్కలు పంపిణీ చేస్తూనే ఉంటా**
**-ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి పర్యావరణాన్ని కాపాడాలి**
**-అవార్డుల గ్రహీత దుంపెన రమేష్ పిలుపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 23** : ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన దుంపేన రమేష్ వృత్తిరీత్యా స్వర్ణకారుడు మెకానిక్ రంగంలో 30 సంవత్సరములు పనిచేసి రేడియో రమేష్ గా పేరు తెచ్చుకున్నారు వాతావరణంలో వస్తున్న మార్పులు పెరుగుతున్న కాలుష్యంపై పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా ఏమైనా చేయాలని 2011 సంవత్సరంలో మొక్కల పంపిణీ ప్రారంభం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని రమేష్ పిలుపునిచ్చారు.ఇప్పటికీ 14 సంవత్సరాల నుంచి నిరంతరం 65 వేలకు పైగా మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ మండలం లో అన్ని గ్రామాలు తిరిగి కరపత్రాలు కూడా పంచాడు.ప్రతి ఇంటి ముందరగాని ఇంటి వెనకాల గాని చెట్లు పెంచాలని అది తన కర్తవ్యం గా భావించి మొక్కలు నాటాలని కోరుతూ వచ్చే తరానికి ప్రాణవాయువు కొరత లేకుండా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని అది చెట్ల వల్లే సాధ్యమవుతుందని ఇది అందరూ గమనించాలని పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ అంటున్నాడు ఇన్ని ఏండ్ల కృషి ఫలితంగానే ఆయన ఇప్పటి వరకు పది అవార్డులు అందుకొని పలువురితో ప్రశంసలు పొందాడు, ప్రశంస అవార్డు ను 2016 -2017 లో, 4- 12 -2022 లో పర్యావరణ సేవారత్న అవార్డు, 29 -1- 2023 లో హరిత మిత్ర అవార్డు, 17-9-2023 లో విశ్వకర్మ లెజెండ్ అవార్డు, 2023 లో మహానంది అవార్డు, 2023 లో స్ఫూర్తి శిఖరం అవార్డు, 4-2-2024 లో విశ్వకర్మ సేవా రత్న అవార్డు,5-5 -2024 పర్యావరణ మిత్ర అవార్డు, భారతరత్న పివి నరసింహారావు జాతీయ అవార్డు, స్వామి వివేకానంద ఐకాన్ అవార్డు 11-1 -2025 లో జాతీయ అవార్డులు అందుకున్నారు, సామాజిక కార్యకర్త రమేష్ మళ్లీ జూన్ నెలలో మొక్కలు పంపిణీ పునః ప్రారంభం చేస్తానని అందరూ సహకరించాలని ఆయన కోరారు.నిరంతరం మొక్కలు పంపిణి చేస్తూనే ఉంటానని సామాజిక కార్యకర్త రమేశ్ అంటున్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై

# పుట్ట మధు ఆరోపణలు మానుకోవాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23** : తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపణలు సరికావని పెద్దపెల్లి జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా మైనార్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మైనార్టీ సెల్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అక్బర్ అలీ, జమీల్ అహ్మద్ లు మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండించారు. గురువారం కాలేశ్వరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. రాజకీయంగా వ్యక్తిగతంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవాలి కానీ, ఐఏఎస్ దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. మంథనిలో గతంలో ఎమ్మెల్యే గా పనిచేసిన చంద్రుపట్ల రాంరెడ్డి తన ప్రత్యర్థుల గురించి వ్యక్తిగత జీవితంగా ఎన్నడూ మాట్లాడలేదని రాజకీయ విమర్శలు చేశారని వారిని చూసి జ్ఞానోదయం కలగాలని అన్నారు. ప్రభుత్వం సరస్వతి పుష్కరాల కొరకు అధిక నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటే లక్షలాది మంది భక్తులు వచ్చి పుష్కర స్నానాన్ని ఆచరిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు ఏజాజ్, ముత్తారం మండల మైనార్టీ అధ్యక్షులు వాజిద్ పాషా ,వసియొద్దీన్ , యండి వలి, యండి నజీర్, మహబూబ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత ఖాజా మొయినోద్దీన్, ఖాజా మజారోద్దీన్, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

## జీవిత బీమాపై తమవంతుగా అవగాహన కల్పించాలి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 23** : జీవిత బీమా పై తమవంతుగా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎండి కెఆర్ సి శేఖర్ అన్నారు. నిర్మల్ బ్రాంచ్ గత ఆర్థిక సంవత్సరంలో ఏపీ తెలంగాణలో మొదటి స్థానంలో రావడంతో ఆయన రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి తమవంతుగా గ్రామీణ ప్రాంతాల్లో నీ రైతులకు, ఉద్యోగులకు, యువతకు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పై పూర్తిగా వివరాలు తెలియజేయాలని దాంతో పాలసీదారులు గా మారే అవకాశం ఉందని అన్నారు.చాలామందికి అవగాహన లేకనే భీమ చేయించుకోవడంలేదని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించి భీమా చేయించి నెంబర్ వన్ బ్రాంచ్ తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి శ్రీనివాసరెడ్డి డిజిఎం అట్ల సురేష్ డి ఎం రవి మేనేజర్ సతీష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి పెళ్ళికి పుస్తె మట్టేల వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 23** : తల్లిదండ్రులు లేని యువతి పెళ్ళికి పుస్తె మట్టలను వితరణ చేసి ఔదార్యం చాటుకున్న ప్రెస్ క్లబ్ పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన గడ్డమీద అర్పిత తండ్రి 20 ఏండ్ల క్రితం, తల్లి నాలుగేండ్ల క్రితం చనిపోయారు.దీంతో అర్పిత ఒంటరి అయి బీడీలు చుడుతూ బ్రతికింది.తన పెళ్లిని జరిపించాలని బంధువులు తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లి గ్రామానికి చెందిన జగన్ తో సంబంధం కుదిర్చి వివాహాన్ని శుక్రవారం జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా మానవీయత హృదయంతో జనం కోసం జర్నలిస్టులు అనే నినాదం తో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు, చీరె వితరణ చేయడం జరిగింది. హిందూ సాంప్రదాయంలో పుస్తే మట్టెల వితరణ చాలా గొప్పదని గ్రామ పురోహితులు రాచర్ల దయానిన్ శర్మ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఎంతో శ్రేష్ఠమని వారికి మంచి ఫలితాలను కూడా ఆ భగవంతుడు కల్పిస్తాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి శ్యామంతుల అనిల్, కులేర్ కిషోర్, బుర్ర, బాబ్జి, సయ్యద్ షరీఫ్, చంద్రమోహన్ రెడ్డి, రవికాంత్, శ్రీ రామోజీ ప్రవీణ్, రవికాంత్, శ్రీ రామోజీ శేఖర్, సురేష్ యాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, మే 23** : వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జగిత్యాల పట్టణంలోని అన్ని మస్జీదుల వద్ద ముస్లిం లు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి,ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాల ను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు అమీన్, ఖాజీం అలీ, నేహాల్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** కాలేశ్వరంలోని శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అని మాజీ ఎంపీపీ ఆ రే దేవక్క కొమురయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల తోపుష్కరాల కు బస్సులు మండల పరిధిలోని గ్రామాల్లో ని పుష్కరాలకు వెళ్ళు భక్తులకు ఉచిత బస్సు తో పాటు త్రివేణి సంగమంకు సంభందించి నీటిని స్థానిక నాయకులు ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఇవ్వటం జరిగింది. రామగిరి మండలంలోని అన్ని గ్రామాల ప్రజల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలు కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దర్శనం కోసం శ్రీధర్ బాబు ఏర్పాటుచేసిన బస్సుల్లో వెళ్తున్న భక్తులకు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రసాదం సరస్వతి పుష్కర పవిత్రమైన త్రివేణి సంగమ నీటిని శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వచ్చిన భక్తులకు అందజే యడం జరిగింది .ఈ కార్యక్రమంలో రామగిరి మండల తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మంథని అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బర్ల శ్రీనివాస్ రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 23 :** నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తంగళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోనీ అన్నారు.తంగళ్ళపల్లి మండలంలోని అంకుశాపూర్, నర్సింహులపల్లె, తాడురూ గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన ధ్యేయమన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ఆర్థిక సమస్యలను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తు న్నామని టోనీ పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతిఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరే వేసే ఉద్దేశ్యం తో పార్టీ నాయకృతం పనిచేస్తుందన్నారు .మహిళలకు ఉచిత బస్సు నుండి నిన్నటి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వరకు ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుం దని ప్రతిఒక్కరు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ లకు ఈ సందర్బంగా లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు తిరుపతి రెడ్డి, అరపల్లి బాలు, నేరెళ్ళ ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశం యాదవ్, కాంగ్రెస్ నేత జనార్దన్ రెడ్డి,శ్రీరామ్ గౌడ్,రంగు శ్రీను,లక్ష్మణ్ ,సర్వయ్య, అంజయ్య వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల రవాణా,ఉత్పత్తి విక్రయాలపై ప్రత్యేక నిఘా

**-నకిలీ విత్తనాలు ఉత్పత్తి,అమ్మేవారిపై,రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు, పి.డి.యాక్ట్ నమోదు**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 23 :** జిల్లా పరిధిలో నకిలీ విత్తనాల ను విక్రయిస్తున్నట్లుగా,రవాణా, ఉత్పత్తి చేస్తున్నట్లు సమాచారం అందింతే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు,రైతులకు జిల్లా ఎస్పీ సూచించారు.వానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్ధంగా ఉందని నకిలీ విత్తనాల సరఫరా,ఉత్పత్తి, అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో తరచు తనిఖీలు చెప్పట్టడం జరుగుతుందన్నారు.జిల్లాలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలను అడ్డుకోవడానికి పోలీస్,వ్యవసాయ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారియొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిం చడం జరుగుతుం దన్నారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా, అమ్మిన,రవాణా చేసే వ్యక్తుల పై క్రిమినల్ కేసులు,పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోస పోకుండా చూసే బాధ్యత వ్యవసాయ, పోలీసు అధికారులుపై ఉంటుందని, జిల్లా పరిధిలో ఉన్న ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ లపై నిఘా ఉంచి ఆకస్మిక తనికిలు చేస్తూ నకిలీ విత్తనాల విక్రయా లను,రవాణాను అడ్డుకట్ట వేయడం జరుగుతుందని, రైతులు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు,నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్100 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని ఎస్పీ గారు సూచించారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**-శిక్షణ ఎస్ఐ సాయి కృష్ణ**



**చురకలు విలేఖరి వీణవంక మే23 :** వీణవంక పోలీసు స్టేషన్లో మండల పరిధిలోని విత్తనాలు,ఎరువుల దుకాణాదారులతో ట్రైనీ ఎస్ఐ సాయి కృష్ణ సమావేశ నిర్వహించారు. వారు మాట్లాడుతూ..జమ్మికుంట రూరల్ సర్కిల్ సీఐ కోరే కిషోర్ సూచనల మేరకు, వ్యవసాయ అధికారితో కలిసి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయించే డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి క్రింది సూచనలు చేశారు.నకిలీ విత్తనాలు అమ్మకానికి పాల్పడకూడదు. గుర్తు తెలియని వ్యక్తులకు పురుగుమందులు, కీటకనాశకాల అమ్మకాలు చేయవద్దు అని సూచించారు.పురుగుమందులు అమ్మేటప్పుడు రైతు ఆధార్, పాస్‌బుక్ జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేయాలి.లాట్ నంబర్, పీసీ నంబర్ సరిగా ఉండాలి.సరైన లైసెన్సు ఉన్నవారే అమ్మకాలు నిర్వహించాలి.ఈ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## యువతి వివాహానికి లయన్స్ క్లబ్ పెద్దపల్లి చేయూత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 23 :** రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన పుట్ట రజితకు వివాహం కు పెద్దపల్లి లైన్స్ క్లబ్ వారు తమ వంతుగా22,116 రూపాయలు ఛక్రమానం అందజేశారు. ఇటీవల రజితకు పెళ్లి కుదిరింది. కాగా రజిత తండ్రి శంకరయ్య 15 యేండ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో రజితకు వివాహం చేయడం తల్లి రాధమ్మకు శక్తికి మించిన భారంగా మారింది.ఆమె కుటుంబ పరిస్థితిని కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకువచ్చారు.ఈ నేపథ్యంలో నిరుపేద వధువు వివాహానికి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యుల సహకారంతో సేకరించిన 22116/- రూపాయలు శుక్రవారం అమ్మాయికి పెళ్లి పందిరిలో అందించారు. పెద్దమనుసుతో నిరుపేద యువతి వివాహానికి చేయూతనందించిన లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యులను పన్నూర్ గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్, సెక్రటరీ లయన్ బోడకుంట రాంకిషన్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, సీనియర్ సభ్యులు లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామిళ్ళ శైలేంద్ర కుమార్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ 23 :** రామిల్ల శైలేంద్ర కుమార్ 4వ వర్ధంతిని పురస్కరించుకొని, వారి కుటుంబ సభ్యులు ఈరోజు గోదావరిఖని విట్టల్ నగర్ లోని అమ్మాపరివార్ ఆశ్రమంలో,అలాగే అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిరుపేదలకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా, ఆయా కూడలాల్లో నివసిస్తున్న నిరుపేద వృద్ధులకు,యాచకులకు,వికలాంగులకు, మహా అన్నదాన కార్యక్రమమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీశే: శైలేంద్ర కుమార్ ఆశయాల మేర, పేదవారికి సహాయం చేయాలనే మంచి తలంపుతో ఈ యొక్క మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామిల్ల శైలేంద్ర కుమార్ సతీమణి శైలజ వారి పిల్లలు వైష్ణవి,వనుష్ణ, వారి తల్లిదండ్రులు రామలింగం-మంగళా , కుటుంబ సభ్యులు రాజేంద్ర కుమార్-జ్యోతి , మహేంద్ర కుమార్-సుప్రియ , వారి బాబాయ్ గురుపాదం , ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చురకలు విలేఖరి వీణవంక మే 23 :** వీణవంక మండల కేంద్రంలో కురుమ, గొల్ల కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప పెద్ద పండుగ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు కురుమ గొల్ల కులస్తులు అమ్మవారిని సమర్పించారు. ఒగ్గు పూజారిలొచ్చే ఒగ్గు డోల తో నృత్యాలతో కురుమ, గొల్ల కులస్తులు మహిళలు పోచమ్మ దేవాలయం చేరుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ గొల్ల కులస్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల కోణంలోనే సర్కారు పథకాలు

**-లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత**

**-భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 23 :**

నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా శుక్రవారం శంకరపట్నం మండలం తాడికల్, ఆముదాలపల్లి,కేశవపట్నం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఆయన లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల విషయంలో ప్రతిపక్షాలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని,అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తూ భూమి పూజలు నిర్వహిస్తున్నామని చెప్పారు. త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, ఆ వెనువెంటనే పెన్షన్లు ఇస్తామని ఆయన వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలను కొనసాగించి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీల మాదిరిగా శుష్క వాగ్దానాలు ఇవ్వదని, చేయగలిగిందే చెబుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలపై కొందరు విమర్శలు చేస్తున్నారని, ఉచిత ప్రయాణాల అవసరం లేనివారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు.ప్రతినిత్యం బస్సు ప్రయాణాలు చేస్తున్న కూరగాయలు, పాల రైతులు,దినసరి కూలీలు, వివిధ షాపుల్లో పనిచేస్తున్న మహిళలను అడిగితే ఉచిత బస్సు ప్రయాణాల వల్ల ఒనగూరే మేలేంటో తెలుస్తుందన్నారు. ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తుందని,వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసు కోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు. సొంతింటి సాకారం చేసే మహత్తర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది మరువలేని గొప్ప దినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శంకర పట్నం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్, మండల తహసిల్దార్ సురేఖ,ఎంపీఓ ప్రభాకర్, పిడి గంగాధర్ ,గృహ నిర్మాణ సంస్థ డివిజనల్ ఇంజనీర్ వెంకట్ రమణ ఏఈ మూద్ అలీ పిసిసి సభ్యుడు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతరెడ్డి పద్మ, పార్టీ నాయకులు ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, జనగామ అనిల్, అమ్ముల ఓదెలు, మొలంగూరు సదానందం, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మర్రి యాదవ్, తిరుమల్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, దేవ శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్, ముక్కిస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

శంకరపట్నం మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు 7,13,000 రూపాయల విలువగల చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.శుక్రవారం మండల కేంద్రం లోని రైతు వేదికలో ఆయన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, పార్టీ నాయకులు కే పద్మ సిహెచ్ పద్మ, సదానందం, బంగారు తిరుపతి, గట్టు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం ఎన్నిక



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 23 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూర్ లో శుక్రవారం రోజున శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం అలుగునూరు 14వ వార్షిక మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది, పాలకవర్గం 4 స్థానాలు ఖాళీ అయినందున అదే రోజు పాలకవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ 4 స్థానాలకు ఎన్నికల అధికారి పరకాల ఎల్లయ్య ఎన్నికలు నిర్వహించారు అందులో గుడిపాటి లక్ష్మారెడ్డి ,చిందం చంద్రయ్య, తమ్మనవేని ఓదెలు, సిల్ల పర్షయ్య గార్లు ఎన్నికైనారు తరువాత అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నికలు నిర్వహించారు అందులో అధ్యక్షునిగా చౌదరి పరుశ రాములు ఒక్కరే నామినేషన్ వేసినందున ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించినారు.ఉపాధ్యక్షులుగా అగునూరి నరేష్ కుమార్ ఒక్కరే నామినేషన్ వేసినందున వారిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించినారు ,మహాసభ ముఖ్యఅతిథిగా పోరండ్ల సమితి అధ్యక్షులు గుంటి వెంకటేశ్వర్లు గారు మరియు ఇతర సంఘాల అధ్యక్షులు పైడిపల్లి మల్లేశం గారు నాగపురి శ్రీనివాస్ గారు ఓడ్నాల నారాయణ గారు ఆడిచర్ల కనకమల్లు గారు చింతాం శ్రీనివాస్ గారు వోరుగంటి సంతోష్ రెడ్డి గారు సమితి గణకులు కొలిపాక సారయ్య, తోడేంగ నాగరాజు, సంఘాల గనుకులు గట్టు శ్రీనివాస్ ,కొట్టాల నాగరాజు వేనింక సాంబరాజు, నాయిని శ్రీనివాస్, నూనె వెంకటేష్, మరియు సంఘ అధ్యక్షులు సిరిసిల్ల అంజయ్య ఉపాధ్యక్షులు చల్ల లక్ష్మణ్ పాలకవర్గం సింగం రమేష్ జాప దేవేందర్ రెడ్డి చల్ల శ్రీనివాస్ గంజి సంజీవ్ చిందం మల్లేశం మరియు సంఘం అకౌంటెంట్ అనుమండ్ల ప్రవీణ్ మరియు సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేసినారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు , సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అధ్యక్షులు చౌదరి పరశురాములు గారు తెలుపడం జరిగింది.

# సిరిసిల్ల వైద్య కళాశాలకు మృత దేహం అప్పగింత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 23 :** సిరిసిల్ల జిల్లా వైద్య కళాశాలకు వేముల వాడ గుడి ప్రాంగణంలో వున్న అనాథ వ్యక్తి మృత దేహాన్ని సంబంధిత ఏరియా వేములవాడ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ హెచ్ ఓ అందచేశారు.వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ నారాయణ,ఉప ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ మరియు న్యాయ శాస్త్ర,అంతర్ నిర్మాణ శాస్త్ర విభాగాధిపతులు డాక్టర్ నిర్మీష,డాక్టర్ అన్వర్ ఉన్నీసా, డాక్టర్ అర్పితలకు అట్టి భౌతిక దేహాన్ని అందచేశారు.ఈ భౌతిక దేహం వైద్య విద్యార్థులకు అంతర్నిర్మాణ శాస్త్ర బోధన సులభ తరమవుతుందని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా వేముల వాడ ఎస్ హెచ్ ఓ ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో అయినా అనాథ మృతదేహాలను ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు వైద్య కళాశాలకు అందించాలని,అందుకు కళాశాల న్యాయ విభాగాధిపతి డాక్టర్ నిర్విష కు తెలియ చేయాలని కోరారు.సిరిసిల్ల జిల్లా వాసులు,భౌతిక దేహాలను వైద్య కళాశాలకు దానం చేయాలనుకున్న వారు తమ అంగీకార పత్రం పూర్తి చేసి న్యాయ విభాగంలో అందించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.వివరాలకు 8008821371ఫోన్ కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సిరిసిల్ల వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ కోరారు.

## నేడు మెట్‌పల్లిలో తిరంగాయాత్ర

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 23 :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ త్రివిధ దళాల సేవలకు కృతజ్ఞతగా నేడు బిజెపి ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించనున్నట్లు పట్టణ బిజెపి అధ్యక్షుడు బోడ్ల రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిరంగాయాత్ర ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి మొదలై కొత్త బస్టాండ్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ తిరంగాయాత్రలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 23 :** జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్14,17 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు శుక్రవారం జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులను శనివారం నుండి మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలను జిల్లా కవి గాయకుడు గోవిందుల జలపతి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గువ్వ శ్రీనివాస్ పాదం మహేందర్ ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు బాక్సింగ్ పోటీలో పాల్గొన్నారు. అండర్14 కేటగిరీలో వినయ్, సాయి, దుగ్యాల రాఘవ్ రావు,అఖిల్, రిశీథ్, శ్రీచరన్,చరణ్ సాయిఅండర్ 17 లోకేష్,శ్రీకర్, శివ ,అక్షయ్ బాలికలలో స్వరాలి, తేజస్విని ఎంపికయ్యారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా క్రీడా ల అధికారి రవికుమార్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాగర్, జాయింట్ సెక్రటరీ అరుణ్ , సభ్యులు మహిపాల్ రాజు రాజేందర్, పాదం తిరుపతి, కోచ్ లు వంశీకృష్ణ, నవీన్ లు క్రీడాకారులను అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**-ఉపాధ్యాయ ఎంఎల్సి మల్క కొమురయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిభిరాలలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎం ఎల్ సి మల్క కొమురయ్య శుక్రవారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో నైపుణ్య అభివృద్ధి పెంపొందించేలా, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించేలా బోధనాభ్యాస ప్రక్రియ జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే భోధనాభ్యసన ప్రక్రియలు, విద్యార్థుల అభివృద్ధి తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా విశ్వాసం పెంపొందించి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏం ఎల్ సి కొమురయ్య పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఎం ఎల్ సి మల్క కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, డిసిబి సెక్రటరీ హన్మంతు, జిల్లా సెక్టోరల్ అధికారులు పిఎం షేక్, పెద్దపల్లి బాలికల జిల్లా ఫరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మంత్రి సారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

-ఇందుర్తి వృద్ధురాలు వెంకటమ్మ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం
-ఇల్లు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 23 :** చిగురుమామి మండలం ఇందుర్తి గ్రామంలో శిథిలమై నిరాశ్రయురాలినైన నైన నాకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంథెన వెంకటమ్మ అనే వృద్ధురాలు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్కు కరీంనగర్ లో మొరపెట్టుకుంది. సదరు వృద్ధురాలి నుంచి వినతిపత్రం స్వీకరించిన మంత్రి పొన్నం సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇల్లు కేటాయించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఫోన్లో ఆదేశించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి శిథిలావస్థకు చేరిన ఇంట్లో ఉంటున్నాని, గత సంవత్సరం 25.08.2024 తేదిన కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కూలి పోయిందని.. ఆ సమయంలో ఇందుర్తి గ్రామ పంచాయితీ సెక్రటరీ కూలిన ఇల్లును పరిశీలించారని, చిగురుమామిడి తహసిల్దార్ ప్రభుత్వం 16.500/ (అక్షరాల పదహారు వేల ఐదు వందల రూపాయలు) నష్టపరిహారం అందించారని మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. అప్పటి నుంచి మంథెన వెంకటమ్మ అక్కడే చెట్లుక్రింద ఓ గుడిసెలో నివాసం ఉంటోంది.

# మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 23 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ శుక్రవారం కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు, పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి,వాటిని సక్రమం గా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షిం చారు. వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్అదాలత్‌లో రాజీపడేం దుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏక్తాయాత్రను విజయవంతం చేసిన
# హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు

-మీడియా సమావేశంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 23 :** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆద్వర్యంలో హనుమాన్ జయంతి రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని,కరీంనగర్‌లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చారన్నారు. భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో... అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్రను విజయవంతం చేశారని తెలిపారు. హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెల్లేలా కొండంత అండను చేకూర్చింద న్నారు. స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బందువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. కరీంనగర్ అంటేనే కాషాయం అనే విధంగా నగర వీధులన్నీ కాషాయ జెండాలతో రెపరెప లాడుతూ అందరికి ఆనందం కలిగిం చాయన్నారు. చిన్నారులు సైతం ఏక్తా యాత్ర ర్యాలీలో ఎంతో ఉత్సహంగా పాల్గొని... నడిరేయి జాము వరకు సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారనీ తెలిపారు. గత కొద్ది రోజులుగా మంత్రి బండి సంజయ్ గారి ఆదేశాల మేరకు హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క సోదరుడికి హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నిన్నటి ర్యాలీని చూసిన తర్వత కొంత మంది నిద్రలేని రాత్రిని గడిపారనీ, కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక, అసూయతో కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పీచ్ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు .హిందువులు కలిసి ఐక్యంగా ఉండి... దేశం కోసం,ధర్మం కోసం ఏం చేయాల నే విషయాలను బండి సంజయ్ చాలా గొప్పగా వివరించారని, ముఖ్యంగా సనాత ధర్మం, దేశ గొప్పదనం, హిందుత్వ గొప్పదనం లాంటి ఎన్నో విషయాలను కరీంనగర్ ప్రజలకు తెలియజేశారన్నారు. భారత్ పాక్ యుద్ధాన్ని ఖర్గే, రాహుల్, రేవంత్ లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న మనస్తత్వం తో ఆలోచించడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటి కైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన దేశాన్ని చిన్నగా చూస్తూ...ప్రత్యర్థ దేశాలను గొప్పగా చూసే మనస్తత్వంను మార్చు కోవాలన్నారు. శత్రు దేశం స్థవరాలను కుప్ప కూల్చి... యుద్ధంలో విజయ కేతనం ఎగరవేసిన చరిత్ర మన భారత సైన్యం దనీ , ఇంత గొప్ప సైని శక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కువ అంచనా వేయడం అనేది చాలా దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఇలాంటి దిగజారుడు తనాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలన్నారు. కల్వకుంట్ల కవిత వాళ్ల తండ్రికి లెటర్ రాస్తే... కరీంనగర్ లో ఒక మంత్రి బీజేపి బీఆర్ఎస్ పై వ్యాక్యలు చేస్తున్న మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ లో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీ కి ఏమైనా సంబంధం ఉందా.. బీఆర్ఎస్ నాయకులు ఆ లేక పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు. గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లదే న్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని... పోటి చేసే పరిస్థితి ఉంది తప్పా... బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. మంత్రి తెలిసి తెలియక మాట్లాడుతు న్నారా.... గత విషయాలను మరిచి మాట్లాడుతున్నారా ఆయనే సమాదానం చెప్పాలన్నారు. లోపాయికార ఒప్పదం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు పలికిన చరిత్ర వాళ్లకే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీజేపి పార్టీ ఆధిపత్యాన్ని ఎవ్వరూ కూడ అడ్డుకునే పరిస్థితి లేదని , బీఆర్ఎస్ పార్టీ కి పత్యామ్నాయంగా ప్రజలు బీజేపి పార్టీ వైపు చూస్తున్నారనే కవిత చెప్పిన మాట సజీవ సాక్ష్యమ న్నారు. మీడియా సమావేశంలో బిజెపి మాజీ కార్పోరేట్లు, నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి
# నాయకుల కృషితో రోడ్డు ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** కొన్ని సంవత్సరాలనుండి ఓసి 2 ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని మేనేజర్, జనరల్ మేనేజర్ నుండి మొదలుకొని సీ అండ్ ఎండి వరకు ఓసి 2 రోడ్డు కొరకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి గత సంవత్సరం వినతిపత్రం ఇచ్చి మరియు ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో చెప్పించి ఫాలోఅప్ చేయడం మూలంగా రోడ్డు మంజూరి అయింది టెండర్ పూర్తయిందని ఐఎన్టియుసి ఆర్.జి.3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి - మంథని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మైసమ్మ టెంపుల్ వరకు మరియు మేనేజర్ ఆఫీస్ నుండి సైట్ ఆఫీస్ వరకు ఒక కోటి ఏనభై లక్షలతో తారు రోడ్డు మంజూరు అయింది అని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మస్టర్ పడడానికి మాన్వే కి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడేవారు ఉద్యోగుల కార్లు బైకులు బురుదతో పాడైపోయేవి ఇక నుండి అలాంటి ఇబ్బందులు తొలగిపోయాయని పేర్కొన్నారు. రోడ్డు సాంక్షన్ అయినందుకు ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి ఐఎన్టీయుసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి మరియు నర్సింహా రెడ్డి కి కోట రవీందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## వైభవోపేతంగా 9వ రోజు
# "సరస్వతి నవరత్న మాలా హారతి"



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాలేశ్వరం సరస్వతి పుష్కర ఘాట్) మే 23 :**

మంథని నియోజకవర్గం లోని కాలేశ్వరం సరస్వతి పుష్కరాల్లో భాగం గా శుక్రవారం 9వ రోజు నవరత్న మాల హారతి ఘనంగా నిర్వహించారు. సరస్వతి పుష్కరాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సరస్వతి నవరత్న మాలా హారతి 9వ రోజు శు క్రవారం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున హాజరై శ్రీ సరస్వతీ దేవిని పూజించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై, హారతి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన మాట్లాడుతూ, సాంస్కృతిక విలువలను, ధార్మిక పరంపరలను ఇలా ఉత్సవాల ద్వారా ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషమని తెలిపారు. సాయంత్రం వర్షం వచ్చినప్పటికి హారతి కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. సరస్వతి పుష్కరాలు జరుగనున్న 26వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

